

# హైదరాబాద్ వార్త

## కబ్జాదారుల ఆగడాలు అరికట్టాలి

### సిఎం కెసిఆర్‌కు దుండిగల్‌కు చెందిన బాధితుల విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 3,ప్రభాతవార్త: కబ్జాదారుల ఆగడాలను అరికట్టి తమకు న్యాయం చేయాలని దుండిగల్‌కు చెందిన బాధితులు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమూవేశంలో బాధతులు తమ గోడును వెల్లబోసుకున్నారు. 2020 సంవత్సరం నుంచి కోర్టుపరిధిలో ఉన్న భూమి తమదేనంటూ గతనెల 16వ తేదీన వందమంది తో పొలంలో పనిచేస్తున్న తమపై దాడి చేసి తమభూమి నుంచి వెళ్లగొట్టి, భయభ్రాంతులకు గురిచేశారన్నారు. దీనిపై వెంటనే 100కుడయల్ చేయగా సంబంధిత దుండిగల్ ఎపోలీస్ స్టేషన్ నుంచి వచ్చిన పోలీసులు ఫిర్యాదు చేసిన తమని తీసుకెళ్ళి పోలీస్ స్టేషన్‌లో పెట్టి ఉదయం నుంచి సాయంత్రంవరకు నిర్భందించారని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా ఆభూమి వైపు వెళ్లమని కాగితం రాసిస్తేనే తమను వదిలిపెడతామని లేకపోతే అక్రమ కేసులు పెట్టి జైల్లో పెడతామంటూ సిఐ, ఏఎస్ఐ తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. కోర్టు ఆదేశాలు ఉల్లంగిస్తూ సివిల్ విషయాలోన్ల తలదూరుస్తున్న సదరు పోలీసు అధికారులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని సిఎం కెసిఆర్‌కు బాధితులు విజ్ఞప్తి చేశారు.

## సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాం

### డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, అక్టోబర్ 3 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజకవర్గం అమగ్ర అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టామని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. తార్నాక డివిజన్‌లో సుమారు రూ. 27 కోట్ల వ్యయంతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా సదుపాయాలను కల్పించడంతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ కీలక ప్రాజెక్టులను నియోజక వర్గంలో చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ఆయన రూ.13 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి భవనం, రూ. 6.99 కోట్లతో కళ్యాణ మండపం, రూ. 6 కోట్లతో అంతర్జాతీయ స్మిమ్మింగ్ పూల్ నిర్మాణం పనులను ప్రారంభించారు. అదేవిదంగా తార్నాక నాగార్జున నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీదావఖాన, రూ.25లక్షలతో పార్కు అభివృద్ధి, రూ. 50లక్షలతో సివరేజరి, రూ.22లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు శామలహేమ, రాసూరి సునిత, కంది శైలజ, బీఆర్ఎస్ నాయకులు కిషోర్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్‌తో పాటు డా. రాజశ్రీ, డా.తేజస్విని, సిహెచ్ సునిల్ ముదిరాజ్, ఆలకుంట హరి, గుండెల్లి మధుకర్, ఎర్ర శ్యామ్‌కుమార్, నాగు, జింకల మల్లేష్, మధుబాబు, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, కోళ్ల వెంకటేష్ యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నవరస భక్తి శ్రావణం కళాకృతి భక్తిమృతం కూచిపూడి నృత్యరూపకం



రవీంద్రభారతి, అక్టోబరు 3 ప్రభాతవార్త : ప్రముఖ శాస్త్రీయ నృత్యసంస్థ కళాకృతి అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో డా. సుజరిత సుందర్‌రాజన్, సుప్రజ సుందర రాజన్‌ల నేతృత్వంలో సంస్థ చిన్నారి శిష్యులచే నవసర భక్తిశ్రవణం భక్తిమృతం కూచిపూడి నృత్యరూపకం నయనానందకరంగా ఆహుతులను మంత్ర ముగ్ధులను చూసింది. భగవంతుని నామాన్ని జపిస్తూ, మహిమను కీర్తిస్తూ, స్మరిస్తూ సాష్టాంగ నమస్కారం చేస్తూ వందనం, పూజించి ఆత్మనివేదన సమర్పించి కూచిపూడి నృత్యకళ ద్వారా భక్తి సారానికి జీవం పోసిన ప్రతిభావంతులైనన 60మంది కళాకారుల బృందం ఈ అద్భుత ప్రదర్శనకు నాందిపలికి అబ్బురపరిచింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఆహ్వానించిన రాష్ట్ర శిశుసంక్షేమశాఖ సత్యవతి రాథోడ్, డా. అరుణబిక్షు, డా. యశోద ఠాకూర్, జోసెఫ్ తదితర ప్రముఖుల్లో హాజరైన వారు కళాకారులను ఎంతగానో అభినందించి ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన కళాకృతి సంస్థను, అధిపతులను ఎంతగానో అభినందించి కళాకారులను సత్కరించారు.

## అమర ప్రేమికులు

### పెళ్లికి పెద్దలు ఒప్పుకోలేదని

### రెండు రోజుల క్రితం ప్రియుడి ఆత్మహత్య

### ప్రియుడి ఆత్మహత్యను తట్టుకోలేక ప్రియురాలి ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న నేహా (ఫైల్‌ఫోటో)

ఒకే చోట పనిచేస్తున్న ఇద్దరి మధ్య చిగురించిన ప్రేమ.. పెళ్లి విషయానికి వచ్చే సరికి ఇద్దరి ప్రాణాలను బలితీసుకుంది. ప్రేమించిన యువతిని పెళ్లి చేసుకునేందుకు ప్రియుడి కుటుంబ సభ్యులు ఒప్పుకోకపోవడంతో గత రెండు రోజుల క్రితం బాలాపూర్‌లో ప్రియుడు మృతి చెందగా, ప్రియుడి మరణవార్త తెలిసిన ప్రియురాలు సైతం ఆత్మహత్య చేసుకొని తనువు చాలించింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని జర్నలిస్టు కాలనీలో చోటుచేసుకున్న హృదయవిదారక సంఘటన చోటుచేసుకుంది.

గచ్చిబౌలి, అక్టోబరు 3 ప్రభాతవార్త : పోలీసుల వివరాల ప్రకారం.. పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్‌కు చెందిన నేహా(19) బ్రతుకుదెరువు కోసం గత 8నెలల క్రితం నగరానికి వలస వచ్చింది. గౌలిదొడ్డి పరిధిలోని జర్నలిస్టు కాలనీలో గల వైష్ణవీ ఉమెన్స్ హాస్టల్‌లో నివాసం ఉంటూ నానక్‌రాంగూడలోని గోల్ఫ్ ఎడ్జ్‌లో గల బరిస్టా బేకరీలో సేల్స్ గర్ల్‌గా పనిచేస్తుంది. బాలాపూర్ పరిధిలోని వెంకటాపురంలో నివాసం ఉండే సల్మాన్ సైతం గత ఆరు నెలల క్రితం బరిస్టా బేకరీలో ఉద్యోగంలో చేరాడు. ఒకే సంస్థలో పని చేస్తున్న నేహా, సల్మాన్‌ల మద్య స్నేహం పెరిగి ప్రేమగా మారింది. ఇద్దరి మద్య ప్రేమ విషయం తెలియడంతో బరిస్టా బేకరీ యాజమాన్యం సల్మాన్‌కు నోటీసులు ఇచ్చి ఉద్యోగం నుంచి తొలగించింది. కాగా నేహాతో ప్రేమ విషయాన్ని సల్మాన్ ఇంట్లో చెప్పి పెళ్లి చేసుకునేందుకు పెద్దల అనుమతి కోసం ప్రయత్నించాడు. నేహాను ప్రేమ వివాహం చేసుకునేందుకు సల్మాన్ కుటుంబ సభ్యులు ఒప్పుకోకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన సల్మాన్ అక్టోబరు 1వ తేదీన తాను నివాసం ఉంటున్న బాలాపూర్ పరిధి లోని వెంకటాపురంలో ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రియుడు ఆత్మహత్య చేసుకొని మ ృతిచెందిన విషయం రెండు రోజుల ఆలస్యంగా తెలుసుకున్న నేహా సైతం తీవ్ర మనస్థాపానికి గురైంది. మంగళవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో తన సోదరితో ఫోన్‌లో మాట్లాడిన నేహా ఉద్యోగానికి వెళ్లకుండా తాను నివాసం ఉంటున్న పిజి హాస్టల్ గదిలోనే ఉండిపోయింది. తనతో పాటు అదే గదిలో ఉంటున్న ఇద్దరు రూమ్‌మేట్స్ ఉద్యోగానికి వెళ్లిన వెంటనే 9.30 గంటల ప్రాంతంలో గది లోపలి నుంచి గడియ పెట్టుకొని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఉదయం 10 గంటల ప్రాంతంలో హాస్టల్ సిబ్బంది గదిని శుభ్రం చేయడం కోసం ఎంతగా తలుపుకొట్టినా తీయకపోవడంతో యాజమాన్యం వద్ద ఉన్న అదనపు తాళాలు తీసుకొని తెరిచి చూడగా, గదిలో ఉన్న ఫ్యాన్‌కు నేహా నిర్జీవంగా తనువు చాలించి కనిపించింది. దీంతో హాస్టల్ నిర్వాహకులు వెంటనే గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించగా, సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## సుస్థిర జీవన విధానానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్

చార్మినార్, అక్టోబరు 3 ప్రభాతవార్త : సుస్థిరమైన జీవన విధానా నికి సమాజంలోని ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ అన్నారు.ప్రభుత్వ సిటీ కళాశాలలో అక్టోబరు నెల 3,4 తేదీలలో వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ సంస్థ నిర్వహిస్తున్న ఇకో బూట్ కాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంచనాలకు మించి వేగంగా పట్టణీకరణ,నగరీకరణ విపరీతంగా పెరుగుతు న్నదని అందుకు తగ్గట్టుగా సుస్థిర జీవనం కోసం అనువైన మార్గా లను అన్వేషించాలని,ఈ విషయంలో విద్యార్థులు చేసి ఆలోచనలు అమలు చేయటానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్,డా.షరీదా తంపాల్,డా.నాగరాజు, డి.జె.నీరజ,డా.నర్మదబూట్ కాంప్‌లోని పది కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు వచ్చాయ్

### సరికొత్త రంగుల్లో 240 వెరైటీలు

### నేటి నుంచి బతుకమ్మ చీరల పంపిణి



హైదరాబాద్, అక్టోబరు 3 ప్రభాతవార్త : తెలంగాణలో మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే బతుకమ్మ పండుగ రానేవస్తోంది.ప్రతీ ఏడాది ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు అందజేస్తున్న బతుకమ్మ చీరలు ఈ ఏడాది కూడా సిద్ధమయ్యాయి.నేత కార్మికులకు ఉపాధి కల్పించడం, మహిళలకు పండుగ కానుక అందించడమే లక్ష్యంగా ప్రతి ఏడాది చీరలను ప్రభుత్వం అందజేస్తోంది. కాగా, తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతీ ఆడబిడ్డకు కొత్త చీరను కానుకగా అందజేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. దీన్ని ఒక శుభకార్యంగా భావించి ఏటా ప్రభుత్వం 18 ఏళ్లు దాటిన ఆడపడుచులకు చీరలను కానుకగా అందజేస్తోంది.ఈ నేపథ్యంలో బతుకమ్మ చీరలు రానే వచ్చేశాయి. వచ్చే నెలలో జరిగే సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రభుత్వం ఆడపడుచులకు అందించే చీరలు నగరానికి చేరుకున్నాయి. వీటిని ప్రతి మహిళకు ఉచితంగా పంపిణి చేయనున్నారు. ఇప్పటికే పలు గోదాములకు కొంత వరకు చీరల స్టాకును అందుబాటులో పెట్టారు. ఇంకా పూర్తి స్థాయిలో చీరలు రానున్నట్లు తెలిసింది. బతుకమ్మ చీరల్లో సరికొత్త రంగుల్లో 240 వెరైటీలు ఉన్నాయి. సిరిసిల్లలోని మరమగ్గాలపై తయారైనీ ఈ చీరల్లో వైవిధ్యం ఉట్టిపడేలా ఈసారి కొత్త రంగుల్లో తీసుకొస్తున్నారు. అంతే గాకుండా ప్రతి చీరల్లోనూ బ్లౌజు కూడా ఉంటుంది. అందరికీ ఒకే రకమైన చీరలు కాకుండా జిహెచ్ఎంసి పరిధిలోని వార్డుల వారిగా విభిన్నంగా రంగులు,డిజైన్ల చీరలను పంపించనున్నారు. ఈ బతుకమ్మ చీరలు తెల్లరేషన్‌కార్డు దారులకే అందజేయనున్నారు. ఇందులో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో 10.46లక్షల తెల్లరేషన్ కార్డులు ఉన్నాయి.

ఈసారి అధిక మాసం వల్ల బతుకమ్మ పండుగపై పలు సందేహాలు వ్యక్తమైనా వచ్చే నెల దసరాకు ముందు సద్దుల బతుకమ్మ నిర్వహించాలని పండితులు సూచించారు. అలాగే చీరల పంపిణి కూడా పండుగకు వారం రోజుల ముందు నుంచే అయా బస్తీల వారీగా పంపిణి చేసే అవకాశం ఉంది. గతంలో ఎదుర్కొన్న ఇబ్బందులు తలెత్తకుండా ఈసారి అవసరమైన చీరలను ముందుగానే తెచ్చిపెట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో బతుకమ్మ చీరల పంపిణి జిహెచ్ఎంసి వార్డుల వారిగా,రేషన్ దుకాణాల వారిగా జరిగేది.పంపిణి విషయంలో ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి విధి విధానాలను ఖరారు చేయలేదు. రేషన్ డీలర్లు, సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల ద్వారా ఇంటింటికీ చీరలను పంపిణి చేయాలనే ఆలోచన కూడా ఉన్నట్లు తెలిసింది.కాగా బుధవారం నుంచి జరిగే పంపిణికి ఇప్పటికే 80 శాతం చీరలు పంపిణీ కేంద్రాలకు చేరుకున్నాయి. ఈ ఏడాది చేనేత సంఘాల ఆధ్వర్యంలో రూ.354 కోట్లతో 1.02 కోట్ల చీరలను సిద్ధం చేశారు. జరీ వివిధ కలర్ కాంబినేసన్‌తో డిజైన్లతో ఆకర్షణీయమైన చీరలు తీయారు చేయబడ్డాయి. 10 రంగులు, 25 డిజైన్లు 240 వెరైటీలతో పంపిణీకి బతుకమ్మ చీరలు సిద్ధమయ్యాయి.

## క్రీడా రంగానికి వంద కోట్లు విడుదల

### అంజనేయ గౌడ్, తలసాని సాయి.. ఆదయ్య నగర్‌లో తలసాని ఛాలెంజ్ కప్ వాలీబాల్ టోర్నమెంట్స్‌ప్రారంభం



రైటప్: మోండా మార్కెట్‌లో తలసాని ఛాలెంజ్ కప్‌ను ప్రారంభిస్తున్న స్పోర్ట్స్ చైర్మన్ అంజనేయ గౌడ్, చిత్రంలో బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్

కంటోన్మెంట్, అక్టోబర్ 3 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో క్రీడా రంగానికి సిఎం కేసిఆర్ వంద కోట్ల నిధులు కేటాయించారని, అందు వల్ల క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో విజయం సాధించి గోల్డ్‌మెడల్ కొట్టాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ అంజనేయగౌడ్, సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్‌లు తెలిపారు. మంగళవారం మోండా మార్కెట్ ఆదయ్య నగర్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన తలసాని ఛాలెంజ్ కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్స్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్స్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. యువతీ, యువకులో ్ల ఉతా ్స హాన్ని, ప్రేరణను కల్పించేందుకు క్రీడలు దోహదపడుతాయన్నారు. హైదరాబాద్ మహా నగరాన్ని దేశంలో మోడల్ సిటీగా మార్చేందుకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. గ్రేటర్ ప్రజలకు అండగా ఉంటూ రాష్ట్రాబివృద్ధికి,గ్రేటర్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మంత్రి తలసాని ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు. రాష్ట్రంలోని 18 వేల గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి ఒక్కొక్క క్రీడా రంగానికి 50 వేలు విలువ చేసే క్రీడా పరికరాలను అందజేసిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో 450 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్య క్రమంలో వరంగల్ మేయర్ కుమారుడు విజయ్, బిఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, ఆకుల హరిక్రిష్ణ, నాగులు, అత్తెల్లి శ్రీనివాస్ గౌడ్, జయరాజ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కాలనీ బస్తీలలో సీసీ కెమెరాల తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలి

### ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 3, ప్రభాతవార్త : ప్రతి కాలనీ బస్తీలలో సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలి అని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ అన్నారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ 33,34 బ్లాక్ కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటు కొరకు తొమ్మిది లక్షల రూపాయల సిడిపి ఫండ్స్‌తో ఏర్పాటు చేసిన 70 సీసీ కెమెరాలను మంగళవారం ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి సిఐ క్రాంతి కుమార్, కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, మాజీ కార్పోరేటర్ మాధవరం రంగారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ గాంధీ మాట్లాడుతూ కాలనీలలో నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. కాలనీ వాసులు ముందుకు రావడం చాలా అభినందనీయమని అన్నారు. శాంతి భద్రతలు కాపాడటానికి పోలీస్ అధికారులు ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై కాలనీ వాసులకు విస్తృత ప్రచారంతో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని అన్నారు. సీసీ కెమెరాలతో నేర శోధన, నేర నివారణకు ఎంతో తోడ్పడతాయని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు తనవంతు కృషిగా ఎమ్మెల్యే ఫండ్ (సిడిపి) ద్వారా ఒక కోటి రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. మహిళలు, ప్రజల రక్షణకు, దొంగతనాలు అరికట్టడానికి సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. వెంకటేశ్వర నగర్ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని, మరిన్ని నిధులు మంజూరు చేస్తానని అన్నారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని అన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే సీసీ కెమెరాల ఏర్పాటుకు నిధులు కేటాయించి సహకరించిన ఎమ్మెల్యే గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, నాయకులు జి.పెద్ద భాస్కర్‌రావు, హరినాథ్, ఆంజనేయులు, లక్ష్మీ, నర్సయ్య, చంద్రమోహన్ సాగర్, శ్రావణిరెడ్డి, విద్యాసాగర్, శివసాగర్, సంపత్, శ్రీను, సోమేష్, చిన్న, భారతమ్మ, కమలమ్మ పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్సెడ్ పే సిబ్బందిని పర్మినెంట్ చేయాలి



మహాధర్నాలో ప్రసంగిస్తున్న తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పాలడుగు భాస్కర్

ధర్నాచౌక్, అక్టోబర్ 3, ప్రభాతవార్త: మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్సెడ్‌పే సిబ్బందినందరినీ తక్షణమే పర్మినెంట్ చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో చెల్లిస్తున్న విధంగానే మున్సిపల్ కార్మికులకు నెలకు 21వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీతో పాటు ఇతర మున్సిపల్ కార్పోరేషన్లలో పనిచేస్తున్న కార్మికులకు 24వేత వేతనం చెల్లించాలని, మున్సిపల్ కార్మికులందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పర్మినెంట్ ఉద్యోగులకు చెల్లిస్తున్న విధంగానే కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వారికి కూడా వీఆర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎర్రా నర్సింహులు, జనగాం రాజమల్లు, జక్కలరవి, ఎస్.పద్మ, వడ్లకాండ నాగమణి, పాలడుగు సుధాకర్, జే.వెంకటేష్, ఆర్.వాణి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇస్సో నేషనల్ గేమ్స్




బ్యాడ్మింటన్ విజేతలకు మెడల్స్ అందజేస్తున్న నిర్వాహకులు

హైదరాబాద్, అక్టోబరు 3,ప్రభాతవార్త: గతకొద్ది రోజులుగా నగరంలోని గాడియం స్కూల్‌లో జరగుతున్న ఇస్సో నేషనల్ గేమ్స్ 2023 పోటీలు మంగళవారం ముగిశాయి. ఈసందర్భంగా వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులు సర్టిఫికేట్‌లు అందజేశారు. దాదాపు 87 ఇంటర్నేషనల్ స్కూళ్ల నుంచి 622మంది విద్యార్థులు ఈపోటీలకు హాజరయ్యారు. చివరిరోజు అండర్ 19 బాయ్స్,అండర్ 14గర్ల్స్,సింగల్స్ డబుల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. కాగా భారత కోచ్ పుల్లెల గోపీచెంద్ గాడియం స్పోర్ట్స్‌పియా కు ముఖ్య సలహాదారుడిగా, బ్యాడ్మింటన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు మెంటర్‌గా కొనసాగుతున్నారు.

## ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డిని పరామర్శించిన మాగంటి



దివంగత డిప్యూటీ స్పీకర్ హారీశ్వర్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న జూబ్లీహిల్స్, పరిగి ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, మహేశ్వర్‌రెడ్డి తదితరులు

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త : జూబ్లీ హిల్స్ శాసన సభ్యులు తెలంగాణ రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్, పరిగి మాజీ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హారీశ్వర్‌రెడ్డి నివాసం లో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుమారుడు పరిగి ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## త్వరలోనే ఇఎస్ఐ హాస్పిటల్ రోడ్డు విస్తరణకు మోక్షం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త : త్వరలోనే ఇ.ఎస్.ఐ హాస్పిటల్ రోడ్డు విస్తరణకు మోక్షం లభించనున్నదని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం సనత్‌నగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాలలో పర్యటించి 3.94కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా బాస్కెట్ బాల్ గ్రౌండ్ వద్ద 65 లక్షలు, వెల్ఫేర్ సెంటర్ గ్రౌండ్ వద్ద 1.05 కోట్లతో, నెహ్రూ పార్క్ వద్ద 73లక్షలు, శివాజీనగర్‌లో 47.20లక్షలు, రవీంద్రనగర్‌లో 31.50లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులతో పాటు ఉదయ్‌నగర్‌లో 72.40 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఎస్ఆర్‌టి క్వార్టర్స్ పార్క్ సమీపంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరగా, సమస్య పరిష్కారానికి 55లక్షలు విడుదల చేస్తున్నట్లు మంత్రి ప్రకటించగా, కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరం సి టైప్ కాలనీలో ఇ.ఎస్.ఐ, బిఎస్ఎన్ఎల్ శాఖలకు చెందిన అధికారులతో పలు అంశాలపై మంత్రి సమావేశం నిర్వహించారు. బిఎస్ఎన్ఎల్‌కు చెందిన నిరుపయోగంగా క్వార్టర్స్ వలన రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, విష కీటకాలకు స్థావరంగా మారాయని ఇటీవల పర్యటనలో స్థానికులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో మంగళవారం మంత్రి ఆయా శాఖలకు చెందిన అధికారులతో సమావేశమయ్యారు. క్వార్టర్స్ మరమ్మత్తులు చేపట్టి పరిసర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని బిఎస్ఎన్ఎల్‌కు చెందిన అధికారి కుమారస్వామికి మంత్రి ఆదేశించారు. అదేవిధంగా ఇ.ఎస్.ఐ హాస్పిటల్ నుండి రవీంద్ర నగర్, సి టైప్ క్వార్టర్స్‌కు వెళ్ళే రహదారి ఇరుకుగా ఉండటం వలన ప్రజలు, వాహన దారులు ఇబ్బందులకు గురవుతున్నారని, రోడ్డు విస్తరణ చేయాల్సిన అవసరం ఉందని మ ంత్రి పేర్కొన్నారు. ఇ.ఎస్.ఐ అధికారి రవికుమార్, వివిధ శాఖలకు చెందిన అధికారులతో కలిసి ఇ.ఎస్.ఐ హాస్పిటల్ రోడ్డును పరిశీలించారు. విస్తరణలో భాగంగా అడ్డంకిగా ఉన్న విద్యుత్ లైన్‌లను తొలగించాల్సి ఉందన్నారు. రోడ్డు విస్తరణ పనులను చేపట్టడం కోసం త్వరలోనే వివిధ శాకల అధికారులతో కలిసి జాయింట్ ఇన్స్‌పెక్టర్ చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కొలన్ లక్ష్మీ, డిసి జగన్, ఈఈ ఇందిర, వాటర్‌వర్క్స్ జిఎం ప్రభు, హార్టికల్చర్ డిడి శ్రీనివాస్, ఎలక్ట్రికల్ డిఈ అమర్‌నాథ్, ఏఎంఓహెచ్ భార్గవ్, టౌన్ ప్లానింగ్ ఏసిపి ఫహీం, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కొలన్ బాల్‌రెడ్డి, నాయకులు ఖలీల్, సరాఫ్ సంతోష్, సురేష్‌గౌడ్, రాజేష్ ముదిరాజ్, ఉదయ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శ్రీకాంత్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి : లాస్య నందిత



4వ వార్డులోరామ్ నగర్‌లో
ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న లాస్య నందిత

కంటోన్మెంట్, అక్టోబర్ 3 ప్రభాతవార్త: వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రతి ఓటర్ కారు గుర్తుకు ఓటువేయాలని కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్ధి లాస్య నందిత విజ్ఞప్తి చేశారు. మంగళవారం 4వ వార్డులోని రామ్ నగర్, ముదిరాజ్ బస్తీ, యాదవ బస్తీల్లో బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్‌తో కలిసి ఇంటింటికి తిరుగుతూ స్థానికులతో మమేకమైయ్యారు. ఆయా బస్తీల్లో స్థానికులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కంటోన్మెంట్‌లో సక్రమంగా అమలైయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. దివంగత ఎమ్మెల్యే తన తండ్రి సాయన్న అడుగు జాడలో ప్రజా సేవ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు టీ.ఎన్.శ్రీనివాస్, శ్రీకాంత్, సదానంద్ గౌడ్, వినోద్, గంగారామ్, మహేశ్, భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 400మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత



ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో హీరోనాని, అడవిశేషు, స్మిత

హైదరాబాద్, అక్టోబరు 3,ప్రభాతవార్త: సినీగాయకురాలు స్మిత తన దాతృత్వాన్ని చాటారు. తాను ఫౌండర్‌గా వ్యవహస్తున్న అలయ్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు, ట్యాబ్స్, ల్యాప్‌టాప్‌లు ఉచితంగా అందజేశారు. మంగళవారం నగరంలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా సినీహీరో నాని, అడవి శేషులు హాజరయ్యారు. ఈసందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా 15జిల్లాల నుంచి 400మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా హీరో నాని మాట్లాడుతూ స్మిత తాను మంచి పనులు చేయడంతో పాటు తనచుట్టూ ఉన్న వారితో చేయిస్తుందని ఇది తమకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ట్యాబ్‌లకు అందుకున్న విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నతశిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం స్మిత మాట్లాడుతూ 2014లో తాము ఈసంస్థను స్థాపించామని అప్పటి నుంచి ఇప్పటివరకు నిర్విరామంగా రకరకాల మార్గాల్లో విద్యార్థులకు సేవలు చేస్తున్నామన్నారు. విద్యార్థులకు అందించిన ట్యాబ్‌లలో వారికి అవసరమైన 20సబ్జెక్టులు ఉంటాయని తెలిపారు.

## మత్స్యకారుల సంక్షేమానికి 1000 కోట్లు కెటాయించాలి



మాసబ్‌ట్యాంక్‌లోని మత్స్యశాఖ
కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న మత్స్యకారులు

మెహిదీపట్నం, అక్టోబర్ 3, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్య కారుల సంక్షేమానికి ఎన్నికల ముందే ఎన్సీడీసీ ద్వారా వేయి కోట్ల రూపాయలతో 64 రకాల సంక్షేమ పథకాలు అమలు చేసి మత్స్యకారులను ఆదుకోవాలని అఖిల భారత మత్స్యకారులు, మత్స్య కార్మిక సమాఖ్య జాతీయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ డిమాండ్ చేశారు. మత్స్య కారుల జీవన ప్రమాణాలు రోజురోజుకు దిగజారుతున్నాయని వారి సొసైటీలకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం చేయాలన్నారు. మత్స్య కారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మాసబ్‌ట్యాంక్‌లోని మత్స్యశాఖ కమిషనర్ కార్యాలయం ముందు మత్స్య కారులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లెల్లల బాలకృష్ణ, తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మాలు మాట్లాడుతూ మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగు పడాలంటే ప్రభుత్వం వెంటనే రూ.1000 కోట్ల నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మురారి మోహన్, చనమోని శంకర్, రాష్ట్ర కార్యదర్శులు ఎం. రమేష్, గొడుగు వెంకట్, రాష్ట్ర నాయకులు సిహెచ్ వెంకన్న బొడ్డు బాల సైదులు, బక్క బాలమణి, చంద్రి పుష్ప, కె.లక్ష్మి, ఎస్.మంగమ్మ, బోద్రమోని నిర్సమ్మ, రావణమోని రాజు, నీళ్ల క్రిష్ణ, సాదు యాదక్క, కె.నర్సింహ్మాలు ఉన్నారు.

## హాత్‌సేహాత్ జోడో యాత్రకు విశేష స్పందన



గండిపేట గ్రామంలో జరిగిన హాత్‌సేహాత్ జోడో యాత్రలో
మహిళకు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డును అందజేస్తున్న దృశ్యం

నార్సింగి, అక్టోబర్ 3 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపల్ పరిధిలోని గండిపేట గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాత్‌సేహాత్ జోడో యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మాజీ సర్పంచ్ కట్ట అశోక్ కుమార్ నాయకత్వంలో జరిగిన ఈ యాత్రలో పీసీసీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6.గ్యారంటీ హామీలున్న కరపత్రంను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది నుంచి అణగారిన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు దక్కాల్సిన అవకాశాలను, హక్కులను అధికార బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. పదేళ్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పాలనతో దేశం అన్ని రంగాలలో వెనుకబడిపోయిందన్నారు. ఆరు నూరైన వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారంను అప్పగించబోతున్నారన్నారు. ఇన్నాళ్లు పేదల పట్ల, వారి సమస్యల పట్ల స్పందించకుండా ఎన్నికల సమయంలో సంక్షేమ పతకాలంటూ అధికార పార్టీల నేతలు హడావుడి చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండయ్య ముదిరాజ్, దుద్దు కిరణ్, పాపిరెడ్డి, శ్రీనివాస్, దశరత్, కౌన్సిలర్లు విజయ్‌బాబు, అమరేందర్‌రెడ్డి, దుర్గేష్ యాదవ్, సీనియర్ నేత యాదగిరి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓబిసి బిల్లు పార్లమెంట్‌లో చర్చించి చట్టబద్ధత కల్పించాలి

బిసి కమిషన్ మాజీ చైర్మన్
బి.ఎస్ రాములు



సమావేశంలో మాట్లాడుతున్న బిఎస్‌రాములు, కోటేశ్వర్‌రావు

హైదరాబాద్, అక్టోబరు 3,ప్రభాతవార్త: పార్లమెంట్ సమావేశాల్లో చర్చించి ఓబిసి బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని బిసి కమిషన్ మాజీ చైర్మన్ బిఎస్. రాములు అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారతీయ ఓబిసి సమాఖ్య అధ్యక్షులు కె.కోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. భారతీయ ఓబిసి సమాఖ్య ఆధ్వర్యంలో ఢిల్లీ, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో పర్యటన విజయతంగా జరిగిందని తెలిపారు. కాంగ్రేస్ పార్టీ తమ అబిప్రాయాన్ని మార్చుకుని ఓబిసి జనగణన లెక్కలు చేసే విధానానికి సానుకూలంగా స్పందించిందన్నారు. అలాగే వివిధ పార్టీల వారు కూడా బిసికులగణన చేయాలని తాము చేసిన సిఫార్సులకు మద్దతు తెలిపారన్నారు. కేంద్రమంత్రులు రాందాస్ అథవాలే, కమిషన్ చైర్మన్ హన్సరామ్ గంగారం తదితరులను కలిసి తమ డిమాండ్లను విన్నవించామన్నారు. ఈనెల 10న నగరంలో భారతీయ ఓబిసి సమాఖ్య సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈకార్యక్రమంలో షేక్ సత్తార్ సాహెబ్, డాక్టర్ ఎం.సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ ఐఎఎస్ పురుషోత్తం, అబ్దుల్ వాహిద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, విద్యుత్ శాఖ అధికారులు

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని భవానీకాలనీలో 43 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న విద్యుత్ లైన్స్ షిఫ్ట్ పనులకు ఆయన మంగళవారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటు పడుతున్నానని తెలిపారు. భవానీ కాలనీ వాసుల అభ్యర్దన మేరకు నిధులు మంజూరు చేయించి 33/11 కేవి లైన్స్ షిఫ్టింగ్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్, డిఇ రత్నాకర్, ప్రేమ్ గౌడ్, రఘు యాదవ్, భవానీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వ్యాప్తి కలిగించడానికి హనుమాన్ చాలీసా పారాయణాలు

చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త: లోకకలాణార్థం విశ్వశాంతి కోసం, ప్రకృతి ఉపద్రవాల నుంచి నివారించడానికి నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మికవాతావరణంలో నిండిపోయింది. హిమాయత్‌నగర్‌లోని ప్రేమసాయి మందిరంలో ప్రముఖ వ్యాపారవేత్త రాచూరి విక్రమ్ సింహ్ కుటుంబ సభ్యులు రాచూరి రమాదేవి, రాచూరి పవిత్ర, రాచూరి వన్ష్ విశ్వక్ సింహ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రజల్లో ఆధ్యాత్మిక వ్యాప్తి కలిగించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు రాచూరి విక్రమ్ సింహ్ వివరించారు. హనుమాన్ చాలీసా పారాయణాన్ని 54 సార్లు వందలాది మంది పాల్గొని చేశారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి 98వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సత్యసాయి సేవా సంస్థలు, హిమాయత్‌నగర్ సమితి సభ్యులచే జూలై 23 నుంచి నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ వేడుకలు 98 రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ బివి.రామకృష్ణ, యూత్ కోఆర్డినేటర్ సిహెచ్.భాస్కర్, యూత్ సేవాదళ్ కోఆర్డినేటర్ శ్రీహర్ష, మహిళా కోఆర్డినేటర్ గిరిజ, కౌముది, ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ కె.హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న బస్తీలో కార్పోరేటర్ పాదయాత్ర



అధికారులతో మాట్లాడుతున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, అక్టోబరు 3 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ మంగళవారం డివిజన్‌లోని చంద్రన్న బస్తీలో అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె బస్తీలో ఉన్న సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులకు పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు జ్యోతిబాయి, సబిత, బిజెపి నాయకులు రామన్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్, మల్లేష్, మహేష్, జె.నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పాల్ సత్యనాథన్ డేవిడ్

హైదరాబాద్, అక్టోబరు 3,ప్రభాతవార్త: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) పార్టీరాష్ట్ర ఉపాధ్యక్షులుగా పాల్ సత్యనాథన్ డేవిడ్ నియమితులయ్యారు. ఈమేరకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో పార్టీ జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వర్‌రావుగౌడ్ నియామకపత్రం అందజేశారు. అనంతరం పాల్ డేవిడ్‌ను ఖైరతాబాద్ ఇంచార్జ్‌గా, కూకట్‌పల్లి ఇంచార్జ్‌గా బుర్రా సంపత్‌గౌడ్, మేడ్చల్ ఇన్చార్జ్‌గా, మంద మురళి ముదిరాజ్‌లను ప్రకటించారు. ఈసందర్భంగా శివనాగేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే నాయత్వంలో దళిత,బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా తమపార్టీ పనిచేస్తుందన్నారు. పాల్ సత్యనాథన్ డేవిడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీపదవి కట్టబెట్టిన కేంద్రమంత్రి రాంధాస్ అథవాలేకు, కార్యదర్శి శివనాగేశ్వర్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిఎపారు. ఈసమావేశంలో నాయకులు లోకేష్‌కుమార్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య బీమా పథకం కార్డులు పంపిణీ



అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్
ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త : అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ మంగళవారం హైదర్‌గూడలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు ఆరోగ్య సంరక్షణ అందించాలనే ఉద్దేశ్యంతో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశ పెట్టారని తెలిపారు. కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు సంధ్య, బిజెపి జిల్లా కార్యదర్శి ఎం.కొమరయ్య, బిజెపి నాయకులు రాచూరి రాజశేఖర్, రమేష్, వెంకటేష్, బి.సిద్దేశ్వర్, కె.నర్సింగరావుతో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అర్హులైన రైతులందరికి రుణమాఫీ చేయాలి

షాబాద్, అక్టోబర్ 3, ప్రభాతవార్త : అరు లైన రైతులందరికి రుణమాఫీ చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు గడిగె గజేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం షాబాద్‌లో రైతువేదికలో మండల రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.... లక్ష రూపాయాలలోపు రుణమాఫీ చాలా మంది రైతులకు మెసెజ్‌లు వస్తున్నాయి కానీ రైతుల రుణమాఫీ కావడం లేదన్నారు. ఈసమస్యను అధికారులు పరిష్కరించాలన్నారు. అదేవిధంగా రైతులు ఫామ్ అయిల్ తోటలు పెట్టుకోవాలని వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మండలంలో విద్యుత్ సమస్యలు చాలా ఉన్నాయని వాటిని పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు దండు యాదవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణరెడ్డి, రైతులు వెంకట్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, చంద్రయ్యగౌడ్, రవీందర్‌గౌడ్, నర్సింలు, వీరేశం , చంద్రబాబు, గౌతం, సత్యం, పద్మనాభం, గౌరీశ్వర్, రాజు తదితరులు ఉన్నారు.

## నేడు మంత్రి పర్యటన

షాబాద్, అక్టోబర్ 3, ప్రభాతవార్త : నేడు షాబాద్ మండలంలో పలు అభివృద్ది కార్యక్రమాలకు శంకుస్థాపన చేయాడానికి రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి హాజరవుతున్నట్లు జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అంకుగూడ వద్ద ఏర్పాట్లును పరిశీలించారు.

## నాంపల్లి మండల అధికారులు రికార్డులు మాయం చేశారు

బేగంబజార్, అక్టోబర్ 3ప్రభాతవార్త: అక్రమంగా మాదిగ కుల ధృవీకరణ పత్రుల విచారణలో నాంపల్లి మండల అధికారులు రికార్డులు మాయం చేశారని ఆరోపిస్తూ రెవెన్యూశాఖ కమీషనర్‌కు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బోయిని ఎల్లేష్‌మాదిగ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మురళీధర్ బాగ్ నివాసులైన ఇతర వర్గాలకు చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా ఎస్సీ మాదిగ కుల ధృవీకరణ పత్రాలను విచారణలో ఉద్దేశ పూర్వకంగా ఒరిజనల్ ధరఖాస్తుల తీయకుండా నిర్లక్ష్యం చేసి మాదిగలకు నష్టం కలిగే విధంగా కుల ధ్రువీకరణ పత్రాల ఒరిజనల్ మాయం చేశారని ఆరోపించారు. వెంటనే విచారణ జరిపించి అక్రమాలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధం



రాబోయే ఎన్నికలపై చర్చిస్తున్న ప్రజా ఏక్తాపార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త

అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 3ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చిన తాము సిద్దంగా ఉన్నట్లు ప్రజా ఎక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ గుప్త తెలిపారు. ఈమేరకు గౌలిగూడలోని జాతీయ పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ శాసనసభ్యులు శివప్రసాద్ కుమారుడు సుధీర్ శ్రీవాస్తవ్, ప్రముఖ జర్నలిస్టు ప్రద్యుమ్నమిశ్రాలతో కలిసి బోనాల శ్రీనివాస్‌గుప్త చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల సంక్షేమ కోసం రాజకీయ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటు పడే వారికి రాబోయే శాసనసభ ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. వివిధ పార్టీలు ప్రజలకు డబ్బులు, మద్యం అందచేసే సంస్కృతికి తమ పార్టీ వ్యతిరేకమన్నారు.

## ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలి



శివాజినగర్‌లో గీతాంజలి పాఠశాలలో విద్యార్థులకు
ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 3, ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతో పాటు వారి ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు వహించాలని లయన్స్ క్లబ్ బంజారాహిల్స్ అధ్యక్షుడు కెల్లా వెంకట్రావ్ అన్నారు. మంగళవారం శివాజినగర్ గీతాంజలి పాఠశాలలో మ్యాక్స్ విజన్ ఐ ఆస్పత్రి సహకారంతో లయన్స్ అధ్యక్షులు కెల్లా వెంకట్రావ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఈఎస్ఐ ఆస్పత్రి వద్ద పేదలకు అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ సత్యనారాయణ, నాగుల సత్యం, రోణంకి జగన్నాథం, మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రి మంజూరు

కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



నాచారంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, అక్టోబర్ 3 ప్రభాతవార్త: ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం నాచారం డివిజన్ లో వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయించారని కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాచారంలో బీఆర్ఎస్ నాయకులతో కార్పోరేటర్ కలిసి హెచ్ఎంటీ నగర్ వద్ద కార్పోటర్ ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందే తాను నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. మంత్రి హరిష్ రావును ఒప్పించి ఆసుపత్రిని మంజూరు చేయించిన బిఎల్ఆర్‌కు కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో సాయిజన్ శేఖర్, అంజి కొరపాక, విఠల్ యాదవ్, భూపాల్ రెడ్డి, నర్సింగ్‌రావు, బొడ్డు శివ, కట్టబుచ్చన్న గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడబోయేది బిజెపి ప్రభుత్వమే

చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త: ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బిజెపి పార్టీ నుంచి పోటీ చేసేందుకు ముందుకు వస్తున్నట్లు డేరెడ్డి స్వామిరెడ్డి అన్నారు. ఇప్పటికే పార్టీ అధిష్టానం విజ్ఞపినత చేసిన మేరకు టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అన్నారు. జవహర్‌నగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎయిర్‌ఫోర్సులో 20 సంవత్సరాల పాటు దేశసేవ చేశానని, ప్రస్తుతం ప్రజాసేవ కోసం ముందుకు వస్తున్నట్లు వివరించారు. ఎక్స్‌సర్వీస్‌మెన్ అయిన నేను ప్రస్తుతం సాయిగ్రూప్‌కు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. సెక్యురిటీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణకు చైర్మన్‌గా, ఆలిండియా సెంట్రల్ అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ సెక్యురిటీ ఇండస్ట్రీకి తెలంగాణ హెడ్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. బిజెపిలో సభ్యత్వం కలిగిన తాను గత అనేక సంవత్సరాలుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం, మహిళలకు స్వయం సమృది సాధించి ఆర్థిక స్వావలంన చేకుర్చేందుకు కుట్టుమిషన్‌లు, బ్యూటీషిన్ వృత్తివిద్యలో శిక్షణ అందిచినట్లు వివరించారు. కరోనా సమయంలో రెండు సంవత్సరాల పాటు నిత్యావసర వస్తూవులు, మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిలతో పాటు బిజెపి కేంద్ర నాయకత్వంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అన్నారు. ఉన్నత విద్యవంతుడైన తనను స్థానిక ప్రజలు ఆదరిస్తారనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.



డబుల్ బెడ్ రూమ్ పట్టాను అందచేస్తున్న బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్

## అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

గోషామహల్, అక్టోబర్ 3ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందచేస్తున్న గొప్ప నాయకుడు, ముఖ్యమంత్రి కెసిఆర్ అని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్ బిలాల్ అన్నారు. డబుల్‌బెడ్ రూమ్‌ల కోసం ధరఖాస్తు చేసుకున్న లాటరీ ద్వారా వచ్చిన లబ్దిదారులకు డబుల్‌బెడ్ రూమ్‌లను ప్రభుత్వం మంజూరు చేయగా గోషామహల్ నియోజకవర్గానికి చెందిన వారికి డబుల్‌బెడ్‌రూమ్ పట్టాలను అందచేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పప్పు, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 6న ఆత్మీయ సమ్మేళనం

గోషామహల్, అక్టోబర్ 3ప్రభాతవార్త:గడ్డం గంగాధర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఈనెల6వ తేదిన నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ నాయకులు, గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఈసమ్మేనాన్ని నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో ఆత్మీయ, సమ్మేనాన్ని10వేల మందితో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహత్తర మహాసభను గోషామహల్ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు, అభిమానులు పాల్గొన్ని విజయ వంతం చేయాలని కోరారు

## హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం ముందుంటుంది

కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్



వివేకానందనగర్‌లో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు
శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 3, ప్రభాతవార్త : పేదలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాల కృషి చేస్తుందని కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. మంగళవారం వివేకానందనగర్ కాలనీ రోడ్ నెంబర్ 6లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని బస్తీల కాలనీలలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇటీవల స్థానిక ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు సహాయ సహకారాలతో అన్ని బస్తీలల్లో అధునాతన మౌలిక వసతులు కల్పించటం జరుగుతుందని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులకు కూడా త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మూర్తి, స్థానిక నాయకులు రోణంకి జగన్నాథం, డివిజన్ యవజన విభాగం అధ్యక్షులు దేవిరింటి మస్తాన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కమ్మరి శ్రీను, అంకమరావు, కవిత, లక్ష్మీ పాల్గొన్నారు.

## ఎల్‌వోసి చెక్కు అందజేత

యాచారం, అక్టోబర్ 3 ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన పెరుమాళ్ల నర్సమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపధ్యంలో హాస్పిటల్ ఖర్చులకు గాను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సహకారంతో మంగళవారం రూ. 45 వేలు ఎల్‌వోసిని ఇప్పించినట్లు టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బి. మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండు, సంజీవ, మద్దెల శశికళ, యశోద, వెంకటమ్మ, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడారంగ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



ఇందిరాపార్కులో కరాటే
షెడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, అక్టోబర్ 3, ప్రభాతవార్త: క్రీడారంగ అభివృద్ధికై తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. మంగళవారం ఇందిరాపార్కులో కరాటే కోచింగ్ ఇచ్చే స్థలంలో 30లక్షల వ్యయంతో నిర్మిస్తున్న షెడ్డు నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరాపార్కులో చాలా మంది కరాటే నేర్చుకుంటున్నారని, వారికి షెడ్డు లేకపోవటం వల్ల వర్షాలకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కరాటే నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు మౌళిక వసతులతో కూడిన షెడ్డును నిర్మించటానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువత విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించి, దేశానికి, రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. క్రీడాకారుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. షెడ్డు నిర్మాణ పనులను వేగవంతం పూర్తి చేసి, క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, షరీఫుద్దీన్, శంకర్‌ముదిరాజ్, మహ్మద్ అలీ, ఉద్యానవన అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే సిఎం కెసిఆర్ లక్ష్యం : మంత్రి తలసాని



దళిత బంధు వాహనాలను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 3 ప్రభాతవార్త: దళితులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలన్నదే సిఎం కేసిఆర్ లక్ష్యమని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద బన్సీలాల్‌పేట్‌కు చెందిన 6 మంది లబ్ధిదారులకు దళిత బంధు పథకం ద్వారా మంజూరైన సిల్ట్ కార్టింగ్ వాహనాలను తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కో దళిత కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలన్నారు. ఈ వాహనాలను మెట్రో వాటర్ వర్క్స్ శాఖకు అద్దెకు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిహెచ్ఎంసి పరిధి లో 162 మందికి ఈ వాహనాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పద్మారావు నగర్ ఇన్‌ఛార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, బన్సీలాల్‌పేట్ అధ్యక్షుడు వెంకటేశ్ రాజు, నాయకులు గజ్జెల శ్రీనివాస్, శివకుమార్, ససురేశ్, వినోద్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువు, క్రీడా రంగాల్లో ప్రతిభ కనబర్చాలి : జంపనప్రతాప్



బోయిన్‌పల్లి ప్లేగ్రౌండ్‌లో గిరిజన ఆశ్రమ హాస్టల్ విద్యార్థుల క్రీడలను ప్రారంభిస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్, అక్టోబర్ 3 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభ కనబర్చి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,క్రీడలతో శారీరక, మానసిక ఎదుగుదల ఉంటుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన గిరిజన వెల్ఫేర్ అశ్రమ నస్కూల్ విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన హాస్టల్ అధికారులు జగదీశ్, సంధ్యా రాణి, నాయకులు జంపన రవి, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గొడుగుల పంపిణీ



చిరు వ్యాపారులకు
గొడుగులు పంపిణీ చేసిన జూటూరు కీర్తిరెడ్డి అభిమానులు

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తిరెడ్డి ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగులను వీధి వ్యాపారులకు కీర్తిరెడ్డి అభిమానులు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలలో మంగళ వారం గొడుగుల పంపిణీ కార్యక్రమం జరిగింది. జూటూరు కీర్తిరెడ్డి ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గత కొంతకాలంగా గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు వెల్ల డించారు. ఇదిలా ఉండగా నియోజకవర్గ పరిధిలోని షేక్‌పేట, రెహమత్‌నగర్, బోరబండ, వెంగళరావునగర్, ఎర్రగడ్డ డివిజన్ పరిధిలలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఇందిరా, శ్రీధర్‌రెడ్డి, నవీన్‌కుమార్, మల్లిగౌడ్, గోపి, శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్, సన్నీ, సద్దాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**



కాలనీ వాసులతో కార్పొరేటర్

అల్వాల్, అక్టోబరు 3 ప్రభాతవార్త: అభివృద్ధి పనులకు ప్రజా సహకారం అవసరమని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం డివిజన్ పరిధిలోని చంద్రాపురం కాలనీలో పర్యటించిన ఆమె పలు అభ్యంతరాలు నేపథ్యంలో నిలిచి పోయిన బాక్స్ డ్రైన్‌ను పరిశీలించారు. సర్కిల్ డిసి శ్రీనివాస్ రెడ్డి, ఇఇ రాజు, ఎఇ లక్ష్మి ఎసిపి సయ్యద్, సెక్షన్ అధికారి రాజేందర్ ఇతర విభాగాలకు చెందిన అధికారులు కార్పొరేటర్‌తో కలిసి సమస్య పరిష్కారానికి కాలనీ వాసులుతో చర్చించారు. వేలాది మందికి ఉపయోగ పడే పనులను కొద్ది మంది ప్రజలు అడ్డుకోవడం భావ్యం కాదని కార్పొరేటర్ పేర్కొన్నారు. బాక్స్ డ్రైన్ నిర్మాణంలోని అభ్యంతరాలను పరిశీలించి ముందుకు సాగుతామని శాంతి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రైవేటు ఆస్తులకు నష్టం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కాంట్రాక్టర్ పనులు చేసుకునే విధంగా సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్, రాజు, మల్లేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షలతో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం



డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

హైదరాబాద్, అక్టోబరు 3 ప్రభాతవార్త: బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని బతుకమ్మకుంటలో 10 లక్షల రూపాయల నిధులతో నూతనంగా వేయనున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మంగళవారం కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డితో కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా వెంకటేష్ మాట్లాడుతూ త్వరలోనే ఇక్కడ మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, సంబంధిత అధికారలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండున్నర కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభించిన ఎమ్మెల్యే దానం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త : మాజీమంత్రి, శాసనసభ్యులు దానం నాగేందర్ మంగళవారం ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో సుడిగాలి పర్యటన నిర్వహించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. జూబ్లీహిల్స్, వెంకటేశ్వర నగర్ డివిజన్‌లలో సుమారుగా రెండున్నర కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్, వాటర్ సప్లై పైప్‌లైన్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఇందిరానగర్, జవహర్‌నగర్, 7 ఎకర్స్ తదితర ప్రాంతాలలో కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్‌తో కలిసి కోటి 36లక్షల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ఉదయనగర్, నూర్ నగర్, సింగిడికుంట తదితర ప్రాంతాలలో కోటి 10లక్షలతో సీవరేజ్, వాటర్ సప్లై పైప్ లైన్ల పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సునీల్, కిరణ్ యాదవ్, రాజేష్, కార్తిక్, దీప, చంద్రకళ, భాగ్య, రాజమణి, రుద్రమణి, రుద్రముని, శంకర్, వివేక్, సర్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాథ సత్యనారాయణ చేపట్టని సాహిత్య ప్రక్రియలేదు



మాట్లాడుతున్న తెలంగాణ సమాచారహక్కుచట్టం పూర్వ కమిషనర్ బుద్దా మురళీ

చిక్కడపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త: కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ చేపట్టని సాహిత్య ప్రక్రియ లేదని తెలంగాణ సమాచార హక్కుచట్టం పూర్వ కమిషనర్ బుద్దా మురళీ అన్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ లో ఎందరో మహానుభావులు మధురస్మృతులు కార్యక్రమం లో భాగంగా కవిసమ్రాట్ విశ్వ నాథ సత్యనారాయణ జయం తి సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సంద ర్భంగా జరిగిన సభలో బుద్దా మురళీ తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ అని అన్నారు. 20వ శతాబ్దంలోని ఆంధ్ర సాహిత్యా నికి, ప్రత్యేకించి సంప్రదాయ సాహిత్యానికి పెద్దదిక్కు విశ్వనాథ వారు అని అన్నారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ ఆయన చేపట్టని ప్రక్రియ లేదని, కావ్యాలు, కవితలు, నవలలు, నాటకాలు, పద్యకా వ్యాలు, ప్రయోగాలు, విమర్శలు, వ్యాసాలు, కథలు, చరిత్రలు ఆయన పాండిత్యానికి అని అన్నారు. జగత్తు ఉన్నంతకాలం ఆయన రచనలు చరిత్రలో నిలిచి ఉంటాయన్నారు.

# రెచ్చిపోతున్న లిక్కర్ మాఫియా

**ఖరీదైన మద్యంలో నాసిరకం మిక్సింగ్**

**శివారు ప్రాంతాలే అడ్డాలుగా సాగుతున్న దందా**

**తాజాగా శేరిలింగంపల్లిలో భారీగా పట్టుబడ్డ నకిలీమద్యం**



హైదరాబాద్, అక్టోబరు 3,ప్రభాతవార్త: నగరంలోని కొన్ని మద్యం దుకాణాల్లో ఖరీదైన మద్యాన్ని దర్జాగా కల్తీచేస్తున్నారు.కంపెనీ,ఎక్సైజ్ శాఖ సీల్‌ను ఏ మాత్రం కదలించకుండా అందులోని మద్యాన్ని చాకచక్యంగా కొంత తీసి..ఆభాగాన్ని ఛీప్‌లిక్కర్‌లతో నీళ్లను కలిపి విక్రయిస్తున్నారు. ఖరీదైన మద్యం తాగుతున్నామని ఫీలయ్యే వారు ఇలాంటి కల్తీ మద్యం బారిన పడి ఆరోగ్యాన్ని డబ్బును కోల్పోతున్నారు.ఇటీవల నగర శివారు ప్రాంతాల్లోనే ఇలాంటి కేసులు ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. వైన్‌షాపులు నిర్వహించే పర్మిట్ రూముల్లో, బార్లలో ఇలాంటివి ఎక్కువగా జరుగుతన్నాయి. తాజాగా హైదరాబాద్ శేరిలింగంపల్లి పరిధిలో భరీగా నకిలీ మద్యం సీసాలను ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. ఖరీదైన స్కాచ్ బాటిళ్లలో తక్కువ ధర కలిగిన మద్యాన్ని కలిపి సొమ్ము చేసుకుంటున్న ఘరానా దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల దగ్గర నుంచి మొత్తం 24పుల్‌బాటిళ్లు పలు విదేశీ కంపెనీలకు చెందిన 294 ఖాళీ బాటిళ్లను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. పబ్‌లో, ప్రైవేట్ ఈవెంట్‌లలో పనిచేస్తునన బార్ సిబ్బంది నుంచి ఈఖరీదైన ఖాళీ స్కాచ్ మద్యం బాటిళ్లను నిందితులు సేకరించి ఆసీసాల్లో తక్కువ ధర కలిగిన మద్యాన్ని కలిపి అమ్ముతున్నారు. ఒరిస్సాకు చెందిన ముగ్గురు నిందితులు ఎండీ అజాం, సుశాంత్, సత్య సుందర్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

**మూతలు కొట్టేందుకు ప్రత్యేక సిబ్బంది..** మూతలు కొట్టడంలో నైపుణ్యం కలిగినవారు రూ.600 విలువైన బాటిళ్ల నుండి మొదలుకొని ఖరీదైన బాటిళ్ల వరకు కల్తీ చేస్తుంటారు. అయితే బార్లలో ఐబి,ఒసి పుల్‌బాటిళ్ల నుండి మద్యాన్ని తీసి ఖరీదైన బాటిళ్లలో కలుపుతూ కల్తీకి పాల్పడుతున్నారు. మరికొన్ని బార్లలో ఏకంగా బాటిళ్లలో వేరే కంపెనీకి చెందిన మద్యం కాకుండా మినరల్ వాటర్ కలుపుతూ యథేచ్ఛగా కల్తీకి పాల్పడుతూ మద్యం ప్రియులు జేబులకు చిల్లు పెడుతున్నారు. వైన్స్‌ల్లో మూతలు కొట్టే ఆనవాయితీ ఇటీవల కాలంలో బార్లకు ఎగబాకింది. అయితే నగర శివార్లలో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించుకుంటున్నారు. రాత్రి సమయాల్లో ఇద్దరుచొప్పున మూతలు కొట్టేవిధుల్లో ఉంటున్నట్లు సమాచారం. కల్తీ చేసిన మద్యాన్ని చాలా చాకచక్యంగా మందుబాబులకు అంటగడుతున్నారు. మొదటిరౌండ్‌లో కోరుకున్న మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. రెండో రౌండ్ కోరితే ఒరిజినల్ లిక్కర్‌లో కొంత మొత్తాన్ని కల్తీచేస్తారు.మూడో రౌండ్‌కోరుకున్న వారికి దాదాపు కల్తీ మద్యం లేదా వేరేబ్రాండ్‌లను సరఫరా చేస్తున్నారన్న ఆరోణలు వినిపిస్తున్నాయి. పైగా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈమాఫియా మరింత రెచ్చిపోయే ఉన్నట్లు పవులువురు అబిప్రాయ పడుతున్నారు.

**ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యమే కారణమా..** కల్తీ మద్యం వ్యవహారాలను అరికట్టేందుకు తరుచుగా తనిఖీలు నిర్వహించాలి. వైన్‌షాపుల్లో మద్యం శాంపిళ్లు తీసి ల్యాబ్‌ల్లో పరీక్ష చేయించాలి. మరోవైపు నకిలీ మూతల తయారీదారులు,పంపిణీ దారులపై కఠినచర్యలు తీసుకోవాలి.అక్రమాలకు పాల్పడే మద్యం వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.కానీ ఎక్సైజ్ శాఖలో ఈతరహా చర్యలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నాయకుల అండదండలు,మామూళ్ల వ్యవహారాలే ఈ నిర్లక్ష్యానికి కారణమేమోనన్న ఆరోపణలు వినిసిస్తున్నాయి.

## లఖింపూర్ ఘటనపై సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

యాచారం, అక్టోబర్ 3 ప్రభాతవార్త : లఖింపూర్ ఘటనను నిరసిస్తూ మంగళవారం యాచారం మండల కేంద్రంలో సిఐటియు, ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భ ంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. మధుసూదన్‌రెడ్డి, వ్యకాస జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పి. బ్రహ్మయ్యలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2021లో వ్యవసాయ, కార్మిక చట్టాలను కార్పోరేట్ శక్తులైన అంబానీ, అదానీలకు అప్పచెప్పడాన్ని అదే విధంగా ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే విధంగా బడ్జెట్‌లో భారీగా నిధులు తగ్గించిన విషయాన్ని నిరసిస్తూ ఢిల్లీ సరిహద్దుల్లో పెద్ద ఎత్తున 11 నెలల పాటు నిరసన చేస్తున్న సందర్బంగా బిజెపి కేంద్ర మంత్రి అజయ్‌మిశ్రా కుట్ర పన్ని మూడు వాహనాలు తెచ్చి ఒక వాహనాన్ని మంత్రి కుమారుడు ఆశిష్ నడిపి ముగ్గురు రైతులు, ఒక విలేకరి మృతికి కారకులయ్యారని విమర్శించారు. వెంటనే అజయ్‌మిశ్రాను మంత్రివర్గం నుండి తొలగించి విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గత 23 రోజుల నుండి అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు తమను రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ చందునాయక్, ధర్మన్నగూడ సర్పంచ్ భాషయ్య, వ్యకాస రాష్ట్ర నాయకులు పుష్ప, రైతు సంఘం నాయకులు ఆంజనేయులు, ఐలయ్య, జంగయ్య, సురేష్, సత్తయ్య, పాల్గొన్నారు.

### రోడ్డు మరమ్మత్తులు చేసిన యాచారం యువకులు

యాచారం - సాగర్ రహదారిపై యాచారం మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు మంగళవారం రోడ్డు మరమ్మత్తులు చేసి సేవా దృక్పధాన్ని చాటుకున్నారు. ఈ సందర్బంగా యువకులు మాట్లాడుతూ గ్రామల్లోని రహదారులన్నీ మరమ్మత్తులకు నోచుకోకుండా ఉన్నాయని ప్రభుత్వం వాటిని పట్టించుకోకపోవడం భాదాకరమంటున్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు చేపడున్నప్పటికీ ప్రయాణీకులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో, రోడ్ల మరమ్మత్తులు చేపట్టడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. ఇకనూనా సంబంధిత అధికారులు రోడ్ల మరమ్మత్తులు చేసి ప్రయాణీకులకు, వాహనదారులకు సౌకర్యాలు కల్పించాలని యువకులు కోరారు.




గండిపేట మండలంలో నల్లబ్యాడ్జీలు పెట్టుకొని ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు

## అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

నార్సింగి, అక్టోబర్ 3 ప్రభాతవార్త : అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని గండిపేట మండల అధ్యక్షురాలు సుధారాణి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నార్సింగిలో అంగన్‌వాడీలు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి సత్యవతి రాథోడ్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని శాంతియుతంగా మేము ధర్నాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మాదిరిగా అంగన్‌వాడీ టీచర్స్ అందరికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, పండుగ సెలవులు, బోనస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు పక్కా భవనాలు నిర్మించాలని అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గండిపేట మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్, రాణి, శోభ, వినోద,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మారేడ్‌పల్లి 2 బిహెచ్‌కె లబ్ధిదారులకు తక్షణమే ఫ్లాట్లు కెటాయించాలి

**మోండా కార్పొరేటర్ కొంతం దీపిక**



మారేడ్‌పల్లి తహశీల్ధార్‌తో సమావేశమైన కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట, అక్టోబర్ 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ మోండా డివిజన్‌లోని వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రభుత్వం నిర్వహించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లలో అర్హులైన లబ్ధిదారులకు తక్షణమే ఫ్లాట్లు కెటాయించాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సికింద్రాబాద్ అర్.డి.ఓ. రవి,మారేడ్‌పల్లి తహశీల్ధార్ పద్మ సుందరితో సమావేశమైయ్యారు. మారేడ్‌పల్లిలో 536 ఇండ్లు నిర్మించేందుకు ప్రభుత్వం లే అవుట్ చేసింది. అందులో 462 ఇండ్లు నిర్మించారు. మొదటి లిస్టులో 232 మందికి ఫ్లాట్లను కెటాయించారు. 2వ లిస్టులో ఉన్న 149 మంది లబ్ధిదారులకు 2బిహెచ్‌కె ఫ్లాట్లు కెటాయించాల్సి ఉంది. అధికారులు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల ఫ్లాట్ల కెటాయింపులలో అనేక తప్పులు జరిగాయని ఊహించుకొని ఫ్లాట్ల కెటాయింపును పెండింగ్‌లో ఉంచడంతో లబ్దిదారులు గత వారం రోజుల నుంచి ఆందోళన చేస్తున్నారు. ఫ్లాట్ల కెటాయింపులో తప్పులు దొర్లకుండా రెవెన్యూ,పోలీసులు,ప్రజా ప్రతినిధులు బస్తీ ప్రజల సమక్షంలో బస్తీ సభలో అర్హులైన లబ్ధిదారులకు ఫ్లాట్లను అలాట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారులకు ఫ్లాట్లు కెటాయించకపోవడంతో 6 సంవత్సరాల నుంచి అద్దె ఇండ్లల్లో నివాసం ఉంటున్న వారికి తక్షణమే ఫ్లాట్లు కెటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## త్వరలోనే మాలల ఆత్మగౌరవ సభ

యాచారం, అక్టోబర్ 3 ప్రభాతవార్త : మాల మహానాడు భవిష్యత్ కార్యాచరణ, 119 నియోజకవర్గాల్లో విస్తృత స్థాయి సమావేశాలు, రాజ్యాంగ పరిరిక్షణకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, కమ్మ, కాపు, రెడ్డి, రెడ్డి, ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు గుండాలు పేర్కొన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ఉచిత విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో రాణించినటువంటి ప్రభుత్వాలకే తమ మద్దతు ఉంటుందన్నారు. రాజకీయ రిజర్వేషన్లలో తమ కోటా తమకే కేటాయించాలని, దళితబంధులో మా వాటా మాకివ్వాలని, గృహలక్ష్మి పథకాన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు లేని వారందరికీ పంచాలని, ప్రతి నియోజక వర్గానికి ఎకరం భూమి అంబేద్కర్ భవనానికి కేటాయించాలన్నారు. గత 27 సంవత్సరాల నుండి దళితులను వర్గీకరణ పేరుతో విభజించి పాలిస్తున్నటువంటి అంశం తేల్చేయాలన్నారు.

## అణగారిన వర్గాలకు అండగా నిలుస్తాం

**ఉప్పులూరి వంశస్తులు**



సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పులూరి వంశస్తులు

హైదరాబాద్, అక్టోబర్ 3 ప్రభాతవార్త: సమాజంలో పేదలు, అణగారిన వర్గాలకు ఆర్థికంగా, వైద్య పరంగా సహాయ సహకారాలు అందజేస్తామని ఉప్పులూరి వంశస్థులు పేర్కొన్నారు. ఉప్పులూరి వెంకటచాలం, వెంకటరత్నం, వెంకటరత్నమ్మ వంశస్థులు ఆత్మీయ సమ్మేళనం వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పులూరి గోపాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్థ సారథి, రవికుమార్, మాధవరావు కీలకపాత్ర పోషించి మాట్లాడుతూ తాము తమ వంశస్థులతో పాటు సమాజంలో పేదలు, అణగారిని వర్గాలకు అండగా ఉంటామన్నారు. ఇది పౌరులుగా తమభాధ్యతగా భావిస్తున్నమని చెప్పారు. ఈ సందర్భంగా పెద్దలు, చిన్నారులు కలిసి ప్రదర్శన నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు.

## గుండెపోటుతో సీనియర్ జర్నలిస్టు దత్తాత్రేయ మృతి

**మంత్రి తలసాని, వామపక్ష నేతలు, జర్నలిస్టుల నివాళి**



హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త : సీనియర్ జర్నలిస్టు డి.దత్తాత్రేయ (52) గుండెపోటుతో మృతిచెందాడు. మంగళవారం ఉదయం 5.30 గంటలకు మెడనొప్పిరావడంతో కుటుంబసభ్యులు ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా తీవ్రమైన గుండె పోటుతో మృతిచెందాడు. ఆయనకు భార్య నిర్మల, ఇద్దరు కూతుర్లు శ్రావణి, హరిణి ఉన్నారు. చిన్న కుమార్తె హరిణి రష్యా దేశంలో మెడిసిన్ చదువుతోంది. దత్తాత్రేయ అంత్యక్రియలు బుధవారం ఉదయం 9గంటలకు నారాయణగూడ హిందూ స్మశాన వాటికలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దత్తాత్రేయ మృతిచెందిన సమాచారం తెలుసుకున్న జర్నలిస్టులు, ప్రజాసంఘాల నేతలు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకొని నివాళులర్పించారు. రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ మంత్రి, బిజెపి నేత సి.కృష్ణాయాదవ్, సిపిఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, సిపిఐ నేతలు విఎస్ బోస్, ఈటి నర్సింహ్మా, బి.వెంకటేష్, ఐజెయూ జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి, టియూడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, టియూడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఆనందం, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు దీపక్‌కుమార్, బిఆర్‌ఎస్ నాయకులు గెల్వయ్య, ఎపిడబ్ల్యుజెఎ అధ్యక్షుడు జె.పుండరీచారి, కోశాధికారి ఎ.మహేందర్, సీనియర్ ఉపాధ్యక్షుడు డి.లక్ష్మణ్, పలువురు సీనియర్ జర్నలిస్టులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబర్‌పేట వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ తరపున దత్తాత్రేయ కుటుంబసభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**టిడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**



మంత్రి మహేందర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తున్న ఫెడరేషన్ నేతలు

సైఫాబాద్, అక్టోబరు 3 ప్రభాత వార్త: జర్నలిస్టులు వెంటనే ఇండ్ల స్థలాలను కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం తదితరులు మంగళవారం రాష్ట్ర సమాచార శాఖ మం త్రి మహేందర్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మంత్రితో ఇళ్ళ స్థలాల సమస్యలపై చర్చించడం జరిగింది. ఇళ్ళ స్థలాల కోసం వేలాది మంది జర్నలిస్టులు దశాబ్ధాలు తరబడి ఎదురు చూస్తున్నారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత 9 సంవత్సరాల కాలంలో ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేయడం జరిగిందని, తాము ఆందోళనలు కూడా చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని, నేటి వరకు ఇళ్ళ స్థలాలు, ఇండ్లు కేటాయించలేదన్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూంల ఇండ్లు, ఇళ్ళ స్థలాలు ఇస్తున్నారని, ఇందుకు సిఎం కెసిఆర్, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఐదారు వేల మంది జర్నలిస్టులు వివిధ సొసైటీల్లో సభ్యులుగా ఉన్నారని ఆ సొసైటీలకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఈ మేరకు సుప్రీంకోర్టు సైతం తీర్పు ఇచ్చిందని, సిఎం అసెంబ్లీలో కూడా హామీ ఇచ్చారని వారు ఈ సందర్భంగా మంత్రికి గుర్తు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటికి కేటాయించిన స్థలాన్ని ఆ సొసైటికి, ఆదే విధంగా జూబ్లీహిల్స్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటి పరిధిలో ఉన్న 9 ఎకరాల స్థలాన్ని జూబ్లీహిల్స్ సొసైటికి కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులు ఇవ్వాలని, అన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో హెల్త్ కార్డులు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని వారు మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జే.ఉదయ్‌భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

యాచారం, అక్టోబర్ 3 ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామం నుండి బిఆర్‌ఎస్, సీపీఎం, బిజెపి, టిడిపిలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మంగళవారం టిపిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్బంగా ఆయన వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు స్వచ్ఛంధంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు ఉండబోతున్నాయని తెలిపారు. అధికార పార్టీ నాయకులు దోచుకున్న డబ్బులతో ప్రజలను కొనుక్కోవాలనుకుంటే అది వాళ్ల అవివేకమన్నారు. పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కోరుకుంటున్నారన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
టెండరు ప్రకటన
GHMC

నిట్ నెం: 22/SE(M)/CRZ/GHMC/2023-24, తేది : 30.09.2023

పనిపేరు: సివిల్ పనులు 02 సం.లు. అంచనా మొత్తం (రూ.లక్షల్లో) : 396.50. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేదీ, సమయం : డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 30.09.2023 సా.5.00గం. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం : 07.10.2023 మ.3.30గం. అధికారి పేరు మరియు చిరునామా సెల్ నెం : శ్రీ వై. మహేశ్వర్ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్, చార్మినార్ జోన్, GHMC, ఫూల్ బాగ్, బాబా నగర్, ఫోన్ : 7993354273. తదుపరి వివరాలు https://tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (M), చార్మినార్ జోన్, GHMC.

DIPR.No.7546-PP/CL/Advt/1/2023-24 తేదీ: 03.10.2023

తెలంగాణ ప్రభుత్వం
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హయత్‌నగర్ సర్కిల్-3 కార్యాలయం, MRO కార్యాలయం ప్రక్కన, సరూర్‌నగర్, హైదరాబాద్, ఇ-మెయిల్: eec3.ghmc@gmail.com
GHMC

**కొటేషన్ ప్రకటన**

కొటేషన్ ప్రకటన సం.EE/HYTNR/LBNZ/14/2023-24/277, తేది: 30.09.2023

పేరొందిన సంస్థల నుండి ఈ దిగువ సంతకందారునికి 04.10.2023న లేదా ముందు చేరేటట్టుగా సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. కొటేషన్ 04.10.2023 తేదీన లేదా ముందు ఉ.11.00 గం. వరకు స్వీకరించబడి మరియు అదే ఉ.11.30 గం. వద్ద తెరువబడును. ఇతర వివరాలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి కార్యాలయ పని వేళలలో పొందవచ్చును.

**ఐటమ్‌ల వివరణ:** (క్ర.సం.1): 4' అక్షరాలతో 10'×8' హార్ట్ ఆకృతిలో వెనుక వైపు మరియు పక్క సైడ్ MS షీట్ గోడగా, పైన టాప్ 3mm ఎక్రెలిక్ మెటీరియల్‌తో "I LOVE NAGOLE" శిల్పాకృతికి పౌడర్ కోటెడ్ సామ్ సంగ్ లైటింగ్‌తో. 2 సంవత్సరాల వారంటీతో లేబర్ ఛార్జీలు, రవాణా వగైరా కలుపుకొని, పూర్తిగా సరఫరా మరియు నెలకొల్పుట. 2) ఇంజనీర్- ఇన్-ఛార్జ్ రూపొందించిన డిజైన్, డ్రాయింగ్స్ ప్రకారం FRP (ఫైబర్ రీఇన్‌ఫోర్స్‌డ్ పాలీమెర్) కాంపోజిట్ మెటీరియల్‌తో పెయింట్ 8'×4'×10' తయారీ సైజ్ శిలా నిర్మిత శిల్పాకృతిపై బంగారు వర్ణపు జింక సరఫరా మరియు స్థాపన, లేబర్, రవాణా ఛార్జీలు వగైరా కలుపుకొని పూర్తిగా. 3) ఇంజనీర్-ఇన్-ఛార్జ్ రూపొందించిన డిజైన్, డ్రాయింగ్స్ ప్రకారం పెయింటింగ్ FRP (ఫైబర్ రీఇన్‌ఫోర్స్‌డ్ పాలీమెర్) కాంపోజిట్ మెటీరియల్‌తో 6' ఎత్తున మానవ ముఖాకృతి రకంగా శిల్పం సరఫరా మరియు స్థాపన, లేబర్ ఛార్జ్ ప్రకారం 45.50 కేజీల బరువుతో కంచు లోహంతో 2×2.5' సైజ్‌లో నిర్మితమైన గాంధీజీ విగ్రహం, సరఫరా మరియు స్థాపన. లేబర్ ఛార్జీలు, రవాణా వగైరాలు కలుపుకొని పూర్తిగా. **పరిమాణం:** లేదు. **యూనిట్:** 1వ క్ర.సం. జాబ్. **మిగిలిన మూడు:** ఒక్కొక్కటి. అమౌంట్: లేదు. **నిబంధనలు:** 1) కొటేషన్లు 04.10.2023న లేదా ముందు ఉ.11.00 గం. వరకు స్వీకరించబడతాయి. వాటినే EE సర్కిల్-3, హయత్‌నగర్ GHMC కార్యాలయంలో ఉ.11.30 గం. వద్ద తెరువబడతాయి. 2) ఏ కారణం వ్యక్తీకరించనక్కర్లేకుండానే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హయత్‌నగర్ వారు కొటేషన్ రద్దు చేయడానికి హక్కు రిజర్వుగా కలిగి ఉన్నారు. **సంబంధిత అధికారి చిరునామా:** శ్రీ రమేష్ బాబు. కె, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్‌నగర్ సర్కిల్-3, GHMC, హైదరాబాద్.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్‌నగర్ సర్కిల్-3, GHMC

DIPR.No.7555-PP/CL/Advt/1/2023-24, తేది: 03.10.2023

**IN THE COURT OF XI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT SECUNDERABAD**
**O.S . NO. 713 OF 2023**

Between:
Smt Susheela Ram Gulabani
Mayur Ram Gulabani
**AND**
TheTahsildar, Secunderabad Mandal At Secunderabad and All Concerned
**... Defendants**

To
All Concerned (Public at large)

Take notice that Plaintiffs above has filed above suit to declare the Plaintiffs as legal heirs of Late Sri Ram Hari kishen Das Gulbani S/o Harikishen Das Gulbani R/o Plot .No.12 Sri Lakshmi Nagar Colony,Old Bowenapally, Tirumalagiri, Secunderabad- 500009 who died intestate on **21-06-2017** and the said suit is posted for appearance and give objections if any of anybody of you whoever in the said suit in person or through their counsel on 1.11.2023 at 10.30 A.M .Otherwise the case will be decided in the interest of one side only.

( By order of the Court)

**MVS SARMA**
**R.L.S.JYOTHI**
Advocates
Manipuri colony,
Saroornagar, Hyd-35
**Ph:9885335669.**

**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE COURT CITY CIVIL COURT AT: HYDERABAD**
**S.O.P. No.89 of 2023**
**NOTICE**

The public in general are hereby informed that my client, **Miss Pramila Bai alias Pramila** D/o. Narayan Singh, Aged about 67 years, Occ: Household, R/o. H.No. 13-5-164/3, LK Nagar, Amlapur, Karwan, Asifnagar, Hyderabad, has filed S.O.P. No.89 of 2023 before Hon'ble 1st Senior Civil Judge Court City Civil Court at Hyderabad with a relief to grant the death benefits of her deceased brother Raja Singh S/o. Narayan Singh who died on 01-09-2017. That Miss Pramila Bai alias Pramila is the only Class II legal heir of late. Raja Singh as such she has filed the above succession suit. The said case stands posted on **20-10-2023**, as such if anyone has any claim in the above case then the person is hereby called upon to be present on the said date at 10:30 am without fail. If not then further steps will be taken and the case will be decided as per rules.

By Order of the Court
**KATIKA RAVINDER REDDY**
**ROHIT MODI**
**Advocates**
O/o. Flat No.201, II Floor,
Abhishrey Abode Apartments,
Guttalabegumpet, Kavuri Hills.

## హస్తినాపురం డివిజన్‌లో రూ. 5 కోట్ల 40లక్షలతో అభివృద్ధి పనులు : సుధీర్‌రెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**వనస్థలిపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** హస్తినాపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దాదాపు 5 కోట్ల 40 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు మంజూరు చేయించడం జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అబివృద్దే తన లక్ష్యమన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలైన యుజిడి, సిసి రోడ్లు, విద్యుత్, మంచినీటి పైప్‌లైన్ పనులను పరిష్కారం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వేల కోట్ల రూపాయలతో ఎల్‌బినగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రానికే ఒక రోల్ మోడల్ నియోజక వర్గంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జల మధుసూధనరెడ్డి, శ్రీనివాస్ నాయక్, దేరంగుల కృష్ణ, డివిజన్ అధ్యక్షులు ఆందోజు సత్యంచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త శ్రీనివాస్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, శివారెడ్డి, నాగిరెడ్డి, అనిత, పల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి : కార్పోరేటర్ శాంతిశేఖర్



సమస్యను తెలుసుకుంటున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం,అక్టోబర్ 3 ప్రభాతవార్త:** ఎన్నికలలోపే మంజూరైన పనులన్నింటిని త్వరితగతిన పూర్తి చేయాలని కార్పోరేటర్ అధికారులకు సూచించారు. రాఘ వేంద్రనగర్‌లోని శివ నర్సింగ్ హోమ్ వెనుకవీధిలో రూ.20లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్డు పనులను ఇంకా ప్రారంభించకోవడం పట్ల కార్పోరేటర్ అధికారులు, కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాటు ఆయా ప్రాంతాల్లో శంకుస్థాపనలు అయి, నిధులు మంజైరైన అభివృద్ధి పనులు ప్రారభం కాకపోవడాన్ని తెలుసుకున్న కార్పోరేటర్ అక్కడికి వెల్లి అధికారులపై అసహనం వ్యక్తం చేసి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈరూపా,ఏఈ లింగారావు, ఇర్కఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్ తోపాటు నాయకులు మేకల ముత్యం రెడ్డి, అశ్వద్దామరెడ్డి, సాయిజన్ శేఖర్, విఠల్ యాదవ్, ప్రీతి రెడ్డి,వెంకటటేశ్వర రెడ్డి తధితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రకటించిన అతి తక్కువ ఐఆర్ ప్రకటనలతో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు

**తుర్కయాంజాల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా కేవలం 5% మధ్యంతర భృతి ప్రకటించడంతో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డిఏలు, బిల్లులు వెంటనే ముంజూరు చేయాలని టీయస్‌యుటియుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గాలయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్లు కే.భిక్షమయ్య, శంకరయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా మేళా విజయవంతం చేయాలి



మేళా బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎల్.రమణ, గణేష్ నేత తదితరులు

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** పద్మశాలి సంఘం ఎల్బినగర్ సర్కిల్ ఆధ్వర్యంలో నవంబర్ 5వ తేదీన ఆటోనగర్‌లోని హరిణవనస్థలి ఆవరణలో 21వ పద్మశాలి దసరా మేళా బ్రోచర్‌ను ఎమ్మెల్సీ ఎల్.రమణ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పద్మశాలి సమాజ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని క్రమం తప్పకుండా నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. సంఘం అధ్యక్షులు పున్న గణేష్‌నేత మాట్లాడుతూ జంటనగరాల నుండి మాత్రమే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పద్మశాలి కులస్థులు వేలాదిగా హాజరవుతూ ప్రోత్స హిస్తున్నారని, మేళాలో పద్మశాలి సమాజం ఎదుర్కొంటున్న సమస్యల న్నింటినీ చర్చించడం జరుగుతుందని తెలిపారు. మేళా ఛైర్మన్‌గా ఎన్నికయిన కౌకుంట్ల రవితేజ మాట్లాడుతూ ఈ సారి మేళాలో పద్మశాలీయులు రాజ కీయంగా ఎదగడం గురించి చర్చించడంతో పాటు, పలు రంగాలలో ప్రతిభ ఉన్నవారికి సన్మానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని అధిక సంఖ్యలో పద్మశాలీయులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మ రఘురాం, గౌరవ అధ్యక్షులు వేముల రామునేత, గడ్డం లక్ష్మీనారాయణ, బూరుగు తులసీదాస్, పున్న రమేష్‌నేత, గుర్రం శ్రావణ్, తలాటి రమేశ్, జెల్ల జగన్నాథం, రావిరాల సంధ్యారాణీ, చెరిపల్లి వర్ణలీల, భారతమ్మ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి స్కూల్ యజమాన్యంపై చర్యలు



కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విచారణ చేస్తున్న విద్యాశాఖ అధికారులు

**ఉప్పల్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** రామంతాపూర్ వివేక్‌నగర్‌లో విద్యార్థిపై పలక విసిరేసిన ఉపాధ్యాయురాలిపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థి సంఘాల నేతలు మంగళవారం స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ వద్దకు ఎస్‌ఎఫ్ఐ నేతలు బైఠాయించి ఆందోళన చేపట్టారు. మండల విద్యాధికారి జి.శశీధర్, బాలల హక్కుల సంఘం అధ్య క్షుడు అనురాధరావు తదితరులు పాఠశాలవద్దకు చేరుకుని విచారణ చేపట్టా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిపై పలకతో దాడి చేసి మృతికి కారణమైన ఉపాధ్యాయులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలగుర్తింపు రద్దుచేయాలని పలువురు విద్యార్థి సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్, ఎర్రం శ్రీనివాస్, ఎం.డి.గౌస్, టి.అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల సందర్బంగా బాలాపూర్ గణేష్ హుండీ ఆదాయం రూ. 11,77,915



ఇన్స్‌పెక్టర్, సిబ్బందిని సన్మానించి బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, లడ్డూ వేలాల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ, విదేశాల్లో విశేష ప్రాచుర్యం పొందిన బాలాపూర్ గణేష్ హుండీ ఆదాయం రూ.11,77,915 వచ్చింది. నవరాత్రిఉత్సవాల సందర్భంగా దర్శించుకున్న ప్రముఖులు, భక్తుల ద్వారా వచ్చిన హుండీ ఆదాయాన్ని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, ఉత్సవాలకు సంబంధించిన వారి సమక్షంలో లెక్కించారు. ఈ నేపథ్యంలో హుండీ ఆదా యం రూ.11,77,915 వచ్చినట్లు అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి ప్రకటించారు. అయితే వచ్చే సంవత్సరం నుండి లడ్డూ వేలం పాట జరిగే ఒక రోజు ముందు అంతకు ముందు సంవత్సరం లడ్డూను వేలంలో తీసుకున్న వారు వేలం డబ్బులను చెల్లించాలని గణేష్ ఉత్సవ సమితి తీర్మాణం చేసింది.

**ఇన్స్‌పెక్టర్, సిబ్బందికి సన్మానం...** కాగా ప్రతిష్టాత్మక బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రశాంతంగా జరగడానికి సహకరించిన బాలాపూర్ పోలీసులకు నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇన్స్‌పెక్టర్ వెంకట్‌రెడ్డి, ఎస్ఐ సైదులు తదితరులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉప్పల్‌లో బతుకమ్మ చీరలు పంపిణీ

**ఉప్పల్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్‌లో బుధవారం నుంచి బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని డిసి శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి రమాదేవి తెలిపారు. సర్కిల్ పరిధిలోని చిలుకానగర్, ఉప్పల్, హబ్సిగూడ, రామంతాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ కేంద్రాలలో చీరలు పంపిణీ చేస్తార ని తెలిపారు. చిలుకానగర్‌లో మహిళా భవన్, న్యూరాంనగర్, ఎస్సీ కమ్యూ నిటిహాల్, బీరప్పగడ్డ, కల్యాణపురి కాలనీ ఇందిరానగర్, బ్యాంక్‌కాలనీలో చీరలు పంపిణీ ఉంటుందని తెలిపారు. అదే విధంగా హబ్సిగూడ డివిజన్, రామంతాపూర్ డివిజన్, ఉప్పల్ డివిజన్‌లో చీరలు పంపిణీ ఉంటుందని తెలిపారు. రేషన్ కార్డు జిరాక్స్‌కాపీలు తెచ్చి చీరలు తీసుకోవాలని కోరారు.

## షాపుల అద్దెకోసం బహిరంగ వేలం

**మలక్‌పేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** దిల్‌సుక్‌నగర్ శ్రీ మారుతీ మందిర్‌కు సంబంధించిన 5 నుండి 18 వరకు గల దుకాణ సముదాయాలను మూడు సంవత్సరాల కాల పరిమితితో అద్దెకు ఇవ్వడానికి బహిరంగ వేలము నిర్వహి స్తున్నట్లు ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ సభ్యుడు కనుమూరి సీతారామరాజు, కార్యనిర్వాహణాధికారి వి.ఎస్.వి. సత్యనారాయణ తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ ఉదయం 10గంటలకు బొగ్గుల కుంట, తిలక్‌రోడ్డు, ఆబిడ్స్‌లోని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ ప్రధాన కార్యాలయంలో వేలం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దరఖాస్తుధర రూ.1000 అని, ఆసక్తి గలవారు దేవాయంలోగాని, 90309 57781, 8341155549 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి : సిఐటియూ

**తుర్కయాంజాల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్ డ్ పే తదితర సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేసి, కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ఛలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి డి కిషన్ జెండా ఊపి తరలించారు. అనంతరం ఆయన మాట్లాడతూ కాంట్రాక్ట్ సిబ్బందినీ వెంటనే పర్మినెంట్ చేసి, ఆంధ్ర ప్రదేశ్‌లో ఇస్తున్నట్లుగా వేతనాలు చెల్లించాలని, మున్సిపల్ కార్పొరేషన్లలో పని చేస్తున్న కార్మికులకు గ్రేటర్ మున్సిపల్ కార్మికులతో పాటు సమానంగా వేతనాలుపెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయ కులు యం.సత్యనారాయణ, ఎన్ యాదగిరి, తుర్కయాంజాల్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీ గాయత్రీ సేవా సంఘం నూతన కార్యవర్గం

**సరూర్‌నగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శ్రీ గాయత్రీ సేవాసంఘం నూతన అధ్యక్షునిగా సీతంరాజు శివప్రసాద్ ఎన్నిక య్యారు. బ్రహ్మశ్రీ ముడిగొండ శంకరశర్మచే జ్యోతి ప్రజ్వలన చేసిన సంఘం సర్వసభ్య సమావేశంలో సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్బంగా అధ్యక్షునిగా సీతంరాజు శివప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఆకెళ్ళ వెంకట సత్యనారాయణమూర్తి, లక్కాప్రగడ రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శిగా శుద్ధపల్లి శ్రీనివాసప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా మంత్రిప్రగ డ వెంకటకృష్ణారావు, అందుకూరి వంశీకృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శిగా శివరామకృష్ణశర్మ, కోశాధికారిగా సత్యసూర్య బాపిరాజు ఎన్నికయ్యారు.

**పేద బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాలు..** కాగా సర్వసభ్య సమా వేశంలో సంఘం ఆధ్వర్యంలో పేద బ్రాహ్మణ విద్యార్థుల చదువుల నిమిత్తం ఉపకార వేతనాలు అందజేశారు. ఈ సందర్బంగా ఎంపిక చేసిన పది మంది పేద బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాల చెక్కులను అందజేశారు.

## ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

**తుర్కయాంజాల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటి రాగన్నగూడ కరెంట్ ఆఫీస్‌వద్ద కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ వారికి 101 యూనిట్లనుండి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కెపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, ఉపాధ్యక్షులు ఇల్లూరి భాస్కర్‌లు పేర్కొన్నారు. అనంతరం కరెంట్ ఆఫీస్ దగ్గర ధర్నా నిరసన చేసారు. అనంతరం ఏఈని వినతి ప త్రం అందజేసి, జీవో నెంబర్ 342 ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.సత్యనారాయణ, బి.మాలాద్రి, కుమార్, ఆదామ్, రాజు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ కార్పొరేషన్ భవన నిర్మాణ పనుల పరిశీలన : మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ దావూద్‌ఖాన్‌గూడ సర్వే నెంబర్ 2లో నిర్మాణంలో ఉన్న బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవనాన్ని మంగళవారం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరిశీలిం చారు. కమీషనర్ బడుగు సుమన్‌రావు, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, ఎఇఇ వినీల్‌గౌడ్ తదితరులతో కలిసి ఆమె భవన నిర్మాణ పనుల పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా భవన నిర్మాణపు పనుల్లో అసంపూర్తిగా ఏమేమి ఉనా న్నయి.. ఎప్పుడు పూర్తి చేస్తారనే విషయాలను పారిజాత కమీషనర్‌ను అడిగి తెలుసుకున్నారు.

## మంత్రి సబితాఇంద్రారెడ్డి వల్లే డివిజన్లలో శరవేగంగా అభివృద్ధి: సూర్ణగంటి అర్జున్

**సరూర్‌నగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవతోనే డివిజన్లలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ స్పష్టం చేశారు. 28వ డివిజన్‌లోని వివిధ కాలనీల్లో ఇటీవల మంత్రి శంకుస్థాపన అభివృద్ధి పనులను మంగళవారం కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, కాలనీల ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడు తూ డివిజన్‌లో రూ.2.5 కోట్ల హెచ్ఎండిఏ నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఈ మేరకు ఆయన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా తమ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేస్తున్న సబితా ఇంద్రారెడ్డికి కాలనీ సంక్షేమ సంఘాలు, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రణాళికబద్దంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** మలక్‌పేట నియోజకవర్గంలో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. ఓల్డ్ మలక్‌పేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రూ. 6.78 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో నిత్యం పర్య టిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైపుద్దీన్ షఫీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతం పాటించాలి : శ్రీవాణి



మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ శ్రీవాణి, డిఇ చందన తదితరులు

**రామంతాపూర్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్ ఆర్టీసి కాలనీలోని అయ్యప్పగుడి వద్ద మంగళవారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాలనీలోని అయ్యప్ప గుడి వద్ద నిత్యం చెత్తాచెదారం వేస్తున్నా రని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రోడ్లపై చెత్తవేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి ఒక్కరు విధిగా చెత్త రిక్షాలు చెత్త ఇవ్వాలని సూచించారు. చెత్త కారణంగా రోగాలు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇ చందన, స్థానిక నేతలు నాసు సతీష్, నగేష్‌గుప్త, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నియామకం : మల్‌రెడ్డి రంగారెడ్డి



నూతన కమిటీని ప్రకటిస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

**తుర్కయాంజాల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ నూతన కమిటీని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రం గారెడ్డి, కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మశివకుమార్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశికే ఐలయ్య సమక్షంలో ఎన్నుకున్నారు. ముగ్గురు వర్కింగ్ ప్రెసిడెంట్స్, ముగ్గురు ఉపాధ్యక్షులు, ముగ్గురు ప్రధాన కార్యదర్శు లు, కోశాధికారులు, వివిధ వార్డుల ఇంచార్జ్‌లు, కార్యవర్గ సభ్యులతోపాటు 24వార్డులకు చెందిన 24 మంది అధ్యక్షులు, మహిళా విభాగం అధ్యక్షులు, యువజన విభాగం అధ్యక్షులు, బీసీ సెల్, ఎస్సి సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్ అధ్యక్ష, ఉపాధ్యక్షులను ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పార్టీ భాద్యతలు అప్పగించిన రంగారెడ్డి, మంగమ్మ, ఐలయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తమవంతు సహకారమందించి పార్టీ గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూపతిగళ్ల మహిపాల్, గురునాద్‌రెడ్డి, కొత్తకుర్మ శివకుమార్, కుంట గోపాల్‌రెడ్డి, సామ భీంరెడ్డి, పూజారి శంకరయ్యగౌడ్ స్థానిక నాయకు లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బిజెపి నేత గడ్డం సాయికిరణ్ చేయూత



మృతురాలి కుటుంబానికి చేయూత అందిస్తున్న గడ్డం సాయికిరణ్ తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** రామంతాపూర్ శ్రీనగర్‌కాలనీకి చెందిన ముత్యాల ఉష రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆమె కుటుంబానికి బిజెపి నేత గడ్డం సాయికిరణ్ చేయూత అందించారు. ఈ మేరకు మంగళ వారం బిజెపి నేత గడ్డం సాయికిరణ్ మృతురాలి కుటుంబానికి రూ.పదివేల అర్థిక సహాయం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తమ వంతు చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : భాగ్యలక్ష్మి



డీసిల్టింగ్ వాహనాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని జలమండలి విభాగానికి చెందిన నూతన డీ సిల్టింగ్ వాహనాన్ని ఆమె ప్రారంభంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మట్టి తొలగించడానికి రోజుల సమయం పట్టేదని, డీసిల్టింగ్ వాహనంతో వెంటనే సమస్య పరిష్కారమవు తుందన్నారు. అదే విధంగా జెట్టింగ్ మెషిన్ వాహనం, సిబ్బందిని పెంచే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జల మండలి మేనేజర్ చందు, ఇన్స్పెక్టర్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలను కంటికి రెప్పలా చూసుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం : మంత్రి సబితారెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** దేశంలో పేదలను కంటికి రెప్పలా చూ సుకుంటున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలంగాణలో సిఎం కెసిఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితాఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని వివిధ డివి జన్లలో రూ.4.05 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందున్న నిరుపేదల కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తున్నదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో మరో సారి బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి సిఎం కెసిఆర్ అవుతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార ్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమీషనర్ బడుగు సుమన్‌రావు, కార్పొరేటర్లు రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, తోట శ్రీధర్‌రెడ్డి, గూడెపు ఇంద్రసేన, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, కో–ఆప్షన్ సభ్యుడు మర్రి జగన్మోహన్‌రెడ్డి, గుర్రం ప్రసన్న వెంకట్‌రెడ్డి, భాగ్యనగర్ సొసైటీ ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, డైరెక్టర్ యెల్చల మమతా సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రామిడి రాంరెడ్డి, రామోజీ శ్రీశైలంచారి, నాయకులు లిక్కి కృష్ణారెడ్డి, అంకంగారి కుమార్‌గౌడ్, ఇంద్రపల్లి యాదగిరి, జంగయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కొత్త తీగలను ఏర్పాటు చేయాలి : బద్దం



ఏడిఈకి వినతి పత్రం అందజేస్తున్న ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలోని కొలకాలనిలలో నూతన విద్యుత్ తీగలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం సరూర్‌నగర్ విద్యుత్ ఏడిఈ తిరుపతయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు విద్యుత్ సమస్యలను గురించి వివరించి వాటిని పరిష్కరించాలని కోరారు. పాతతీగలు చెట్లు, భవనాల మధ్య ఉండడంతో ఎర్తింగ్, లూజ్ కనెక్షన్లు వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వాటిని పరిష్కరించాలన్నారు.

## గుడి నిర్మాణం కోసం రూ.లక్ష విరాళం అందజేస్తా : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న అధ్యక్షుడు యాదగిరి

**నేరేడ్‌మెట్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** వీరవల్లి కంఠమహేశ్వర గుడి నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందజేస్తానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హామినిచ్చారు. వీర వెల్లి గ్రామం కల్లుగీత కార్మిక సహకార సంఘం అధ్యక్షులు గడ్డమీది యాదగిరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంత రం రైతు బంధు సమితి కన్వీనర్ కంచి మల్లయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రేపాక యాదగిరి, సొసైటీ ఉపాధ్యక్షుడు సర్వు ఇస్తారిలతో కలిసి గౌడ కులస్థులు ఎదుర్కుంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు తెలిపారు. అదే విదంగా అసంపూర్తిగా ఉన్న గుడి నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలని, వీరవల్లి చెరువును మిని ట్యాంక్ బాండ్‌గా తీర్చిదిద్దాలని వినతిపత్రాన్ని అంద జేశారు. అందుకు ఆయన సానూకులంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు తీగల స్వామి, జగదీశ్వర్, బిక్షపతి, మల్లే శంకర్, నల్లమాస మల్లయ్య, నరేందర్, పల్లె మల్లేష్, రత్నాకర్ తధితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తా : బండారి లక్ష్మారెడ్డి



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**రామంతాపూర్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజా సేవే లక్ష్యంగా ప్రతి ఒక్కరికి తాను అండగా ఉంటూ పనిచేస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రామంతా పూర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్న నాగేశ్వర్‌రావు ఆధ్వర్యం లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశానికి బండారి లక్ష్మారెడ్డి, తాదూరి శ్రీనివాస్, గొల్లూరి అంజయ్యలు హాజరయ్యారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందించే విధంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని, కార్యకర్తలంతా సమైక్యం గా ఉండి పనిచేయాలని కోరారు. అనంతరం జ్యోష్న నాగేశ్వర్‌రావు, గొల్లూరి అంజయ్యలు మాట్లాడుతూ లక్ష్మారెడ్డి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.ముస్తాక్, నాయకులు పి.శ్రీకాంత్‌గౌడ్, దీటి మల్లయ్య, ముత్యాల నరసింహా,సర్వరాజు, రవిచారి, ఆలే రమేష్, కె.నర్సింగ్‌రావు, పలువురు బిఆర్ఎస్ నేతలు, మహిళా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



ముస్లింలు పవిత్రంగా జరుపుకుంటున్న మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా మౌలాలి మసీదును సందర్శించిన రాచకొండ సిపి డిఎస్ చౌహన్, మల్కాజిగిరి డిసిపి జానకి దరవత్, ఐపీఎస్, ఏసీపీలు ఇతర అధికారులు (ప్రభాతవార్త, మల్కాజ్‌గిరి)